W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక
17-2-2026
వరంగల్




04

## 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన రచయిత సింగర్ కాసర్ల శ్యామ్

వరంగల్ నగరంలోని పిన్నవారి స్ట్రీట్ సూపర్ స్టార్ కృష్ణ కుమారుడు ఘట్టమనేని మహేష్ బాబు క్యాలెండర్‌ను సోమవారం ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రముఖ సినీ పాటల రచయిత సింగర్ కాసర్ల శ్యామ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.



# రచ్చరచ్చ

## ఎర్రబెల్లి వర్సెస్ యశస్విని రెడ్డి

- కాంగ్రెస్ బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఫైట్ .. తీవ్ర ఉద్రిక్తత
- ఎర్రబెల్లిని తొర్రూరు ఎలా రానిస్తారంటూ కాంగ్రెస్ కార్యకర్తల ఫైర్
- లాఠీచార్జితో చెదరగొట్టిన పోలీసులు
- దయాకర్ రావు పిఏ భాస్కర్ పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి
- దయాకర్ పెత్తనం సాగదంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు..
- మునిసిపాలిటీ కైవసం చేసుకుంటామంటున్న బీఆర్ఎస్
- జనగామ వద్ద బీఆర్ఎస్ కౌన్సిలర్లను అడ్డుకోవడానికి ఎంపీ చామల ప్రయత్నం


03

తొర్రూర్ , మహా

తొర్రూరు మునిసిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక.. రాజకీయపార్టీల మధ్య యుద్ధానికి దారితీసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ప్రతిష్టాత్మకంగా మారిన మునిసిపల్ ఎన్నికల్లో ఎర్రబెల్లికి చెక్ చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి డిసైడయ్యారు. ఇటీవల సీఎంపై ఎర్రబెల్లి చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ క్యాడర్ ఎర్రబెల్లిపై తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీలో మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది, బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుని కొట్టుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.


02

## పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.


04

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.


03

### ప్రజావాణి దరఖాస్తుల
## పరిష్కారంపై దృష్టి సారించండి

ప్రజావాణి లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.



## పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లను మున్సిపల్ కమిషనర్ అంజయ్య, అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ లకు ధ్రువపత్రాలను అధికారులు అందజేశారు. ముందుగా నూతన కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా అనంతరం పురపాలక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికకు కౌన్సిలర్ల నుండి ప్రతిపాదనలు అధికారులు ఆహ్వానించారు. ముందుగా ఛైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ ను కౌన్సిలర్ లు ప్రతిపాదించి బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ను ఎన్నుకున్నారు. చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## జేఎన్ఎస్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**హనుమకొండ మహా:** సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా అథ్లెటిక్స్ కు సంబంధించిన పోటీలు హనుమకొండ జిల్లాలో ఈ నెల 20 నుండి 23 వ తేదీ వరకు జరగనున్నాయని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపుగా పదిహేను వందల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడాకారులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, డీఈవో గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, డిపిఈఓ గోపాల్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట,నర్సంపేట మున్సిపాలిటీల్లో ప్రత్యేక సమావేశాలు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ లుగా పాలకుర్తి సారంగపాణి, పెండెం శ్రీ లక్ష్మీ
- సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు

### నర్సంపేట చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల ఏకగ్రీవం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.వర్ధన్నపేట పట్టణం పురపాలక సంఘంవర్ధన్నపేట, పురపాలక సంఘం సమావేశానికి వరంగల్ ఆర్డీఓ సుమా ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, నర్సంపేట ప్రిసైడింగ్ అధికారిగా ఉమారాణిబాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు హాజరై చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు ఎన్నిక ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు.మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ నగర చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి పేరును ఆ పార్టీకి చెందిన సభ్యుడు మాలోతు దేవేందర్ ప్రతిపాదించగా, బెజ్జం పాపయ్య బలపర్చారు. అలాగే, బి ఆర్ ఎస్ పార్టీ నుండి బి ఫామ్ సకాలంలో రానందు వల్ల బి ఆర్ ఎస్ తరపున ఎన్నికల బరిలో నిలుచున్న చైర్మన్ అభ్యర్థిగా గుజ్జ వీరన్న పేరును స్వతంత్ర అభ్యర్థిగా పరిగణిస్తూ బానోతు జ్యోతి ప్రతిపాదించగా, చిలువేరు రమ బలపర్చారు.కాంగ్రేన్ పార్టీ నుంచి మాత్రమే విప్ జారీ చేయడం జరిగిందని, ఇతర పార్టీల నుంచి విప్ జారీ చేయబడలేదని ఈ సందర్భంగా ఆర్డీఓ సుమా పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాలకుర్తి సారంగపాణికిమద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 5 గురు, స్వతంత్ర అభ్యర్థి గా గెలుపొందిన నేతావత్ శిబారాణి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చెయ్యి ఎత్తే విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 7 గురి మద్దతు ఉండడంతో పాలకుర్తి సారంగపాణిని వర్ధన్నపేట పురపాలక సంఘం చైర్పర్సన్ గా ఎన్నికైనట్లు ఆర్డీఓ సుమా ప్రకటించారు.




## లేబర్ కోడ్స్ తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**తొర్రూరు మహా:** కేంద్రంలోని మోడీ సర్కార్ అమలుకు పునుకుంటున్న నాలుగు లేబర్ కోడ్ లు తిరస్కరిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. టియుసిఐ తొర్రూర్ ఏరియా కమిటీ సమావేశం లో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో టియుసిఐ జిల్లా నాయకులు గుండాల సోమా నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం వెంటనే చేయాలని అన్నారు. యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా వేతనాలు పెంచమని అడిగే హక్కు లేకుండా చేస్తున్న లేబర్ కోడ్స్ బ్రిటిష్ పరిపాలన కంటే దుర్మార్గమైన దుష్ఫలితాలను చూపనుందని అన్నారు.. ఇటీవల జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సుమారు 30 కోట్ల మంది కార్మికులు పాల్గొని తమ నిరసన తెలియజేసిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎగుమతి హమాలి యూనియన్ అధ్యక్షులు వడ్లకొండ లక్ష్మయ్య,యాకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అరవపల్లి వెంకన్న, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు బైరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంగళపల్లి వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు పుల్లయ్య పాల్గొన్నారు.



# రచ్చరచ్చ




**తొర్రూర్ , మహా:** తొర్రూరు మునిసిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక.. రాజకీయపార్టీల మధ్య యుద్ధానికి దారితీసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ప్రతిష్టాత్మకంగా మారిన మునిసిపల్ ఎన్నికల్లో ఎర్రబెల్లికి చెక్ చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి డిసైడయ్యారు. ఇటీవల సీఎంపై ఎర్రబెల్లి చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ క్యాడర్ ఎర్రబెల్లిపై తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీల్లో మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది, బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుని కొట్టుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మాజీ మంత్రి బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు పిఏ భాస్కర్ పేపర్లు ఇవ్వడం కోసం వెళ్లడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడి చేశారు పోలీసులు చాకచక్యంగా అతని విడిపించి,ఇరు వర్గాలపై లాఠీఛార్జీ చేశారు. ఈలోగా ఎస్పీ శబరీష్ అక్కడికి చేరుకొని ఉద్రిక్తంగా ఉన్న వాతావరణాన్ని ప్రజలను చెదరగొట్టి శాంతింప చేశారు. ఈ గొడవకు ప్రధాన కారణశీ బీఆర్ఎస్ పార్టీ న్యూహంగా 9 స్థానాలను గెలుచుకోగా, కాంగ్రెస్ ఏడు స్థానాలను గెలిచి ఎక్స్ అఫీషియోతో ఈ మునిసిపాలిటీని గెలుచుకోవాలనుకోవడం. అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి పావులు కదుపుతూ పైఎత్తులు వేసి వరంగల్ ఎంపీ కడియం కావ్య ను రంగంలోకి దింపారు. ఆమె ఓటును ఎక్స్ అఫిషియో ఓటుగా వేయాలని నిర్ణయించడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు వ్యతిరేకించారు అంతేకాకుండా దయాకర్ రావు కౌన్సిలర్లను తీసుకొని మున్సిపాలిటీ ఆఫీస్ వద్దకు రాగానే కాంగ్రెస్ కార్యకర్తలు గొడవకు దిగారు. దాడికి ప్రయత్నించారు. దీంతో ఘర్షణ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని పోలీసులతో తమపై దాడులు, దౌర్జన్యం చేయించి గెలవాలని ఝాన్సీ రెడ్డి యశస్వి రెడ్డి ప్రయత్నిస్తున్నదని దయాకర్ రావు ఆరోపించారు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవసరమైతే మెడైన కోసుకుంటారు కానీ కాంగ్రెస్ వైపు నిలబడరని ఆయన గట్టిగా చెప్పారు కచ్చితంగా తొర్రూరు మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు మున్సిపల్ కేంద్రంకు చేరుకున్న ఝాన్సీ రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉషా దయాకర్ రావు ఎంపీ కావ్య ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు ఎన్నిక తిరిగి రేపటికి వాయిదా పడడంతో కౌన్సిలర్లను ఎవరికి వారు క్యాంపుకు తరలించుకున్నారు. కాగా అంతకుముందు హైదరాబాద్ నుండి తొర్రూరు వస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ల బస్సును ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వర్గీయులు అడ్డుకోగా, ఉద్రిక్తత నెలకొంది. జనగామ వద్ద ఈ సంఘటన జరగ్గా, తర్వాత పోలీసులు శాంతింపజేసి పంపడంతో తొర్రూరు మునిసిపల్ ఆఫీసుకు చేరుకున్నారు. ఎన్నిక వాయిదావేసి అధికారులు షాకిచ్చారు.

## పోలీస్ అధికారికి బిఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వివాదం

తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెకిలాల అలివేల కుమారుడు బీఆర్ఎస్ నాయకుడిని పోలీస్ అధికారి నెట్టివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన యువజన నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిని లోపలికి పంపుతున్నారు మరి మమ్మల్ని ఎందుకు పంపడం లేదని చెప్పి ప్రశ్నించడంతో పోలీసులకు బిఆర్ఎస్ నాయకుడు అయిన మణికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అధికార పార్టీకి పోలీసులు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
### ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన కమిషనర్

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజావాణి లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా.. టౌన్ ప్లానింగ్:33, ఇంజనీరింగ్: 22 రెవిన్యూ: 04, హెల్త్ శానిటేషన్: 02, నీటి సరఫరా: 04, మొత్తం: 65 ఫిర్యాదులగా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్ ,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఓటమి భయంతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్

**తొర్రూరు మహా:** ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు విమర్శించారు. సోమవారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికార అహంకారంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు వాయిదా వేసిందన్నారు.బిఆర్ఎస్ అధిష్టానం వేరే పార్టీలకు ఓటు వేయకుండా వీఫ్ జారీ చేసే బాధ్యత మాజీ మంత్రి దయాకర్ రావుకు అప్పగిస్తే ఆ పత్రాలను మున్సిపల్ అధికారులకు ఇవ్వడానికి మున్సిపాలిటీ కి వెళ్లడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు దయాకర్ రావు పిఏ భాస్కర్ పై చేసిన దాడిని మేం ఖండిస్తున్నామన్నారు. అధికారులకు ఓటు హక్కు కలిగిన వారి పేర్లు ఇవ్వమని కోరినప్పటికీ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ అభ్యర్థులను కిడ్నాప్ చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, నాయకులు నలమాస ప్రమోద్,కుర్ర శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి,అంకుష్, జై సింగ్, రాయిశెట్టి వెంకన్న, ధర్మారపు వేణు, టీకు నాయక్, మాచర్ల వెంకన్న, భాస్కర్, మెకానిక్ రాజు, రమేష్ నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో నిషేధాజ్ఞలు

**జనగామ మహా:** మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక నేపథ్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు సీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మున్సిపల్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ప్రకటించారు. రేపు ఉదయం 6 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6 గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని హెచ్చరించారు.





# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చాటాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా:** నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రేపటి నుండి సైబరాబాద్ కమిషనరేట్ లో ప్రారంభమయ్యే తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో, క్రీడా గ్రామంలో ఎగురవేసే వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడా పతకాన్ని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, క్రీడాకారులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఈ పోటీల్లో పాల్గొనే పోలీస్ క్రీడాకారులకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ట్రాక్ సూట్ తో పాటు స్పోర్ట్స్ షూ, టీ షర్ట్ అందజేశారు.క్రీడాకారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ క్రీడా కారులు తమ సత్తా చూపాలని, పోలీసులు శాంతి భద్రతల్లోనే కాదు క్రీడల్లో కూడా రాణించగలరని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపి నాగయ్య, ఆర్.ఐ సతీష్, ఆర్. ఎస్.ఐ శ్రవణ్ కుమార్, క్యాంపు క్లర్క్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## మట్వాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పట్టణంలోని బట్టల బజార్‌లో గల శ్యామల ఎంటర్‌ప్రైజెస్ (జుట్టు వ్యాపారం) దుకాణంలో జరిగిన దౌర్జన్య ఘటన పై గిర్మాజీపేట కు చెందిన యజమాని నగిశెట్టి కుమారస్వామి వరంగల్ మట్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడు గత ఐదు నెలలుగా హైదరాబాద్ కు చెందిన ఎస్ కె యాకూబ్ తో కలిసి వ్యాపారం నిర్వహిస్తుండగా, లాభాల పంపకంలో విభేదాలు రావడంతో వ్యాపారాన్ని నిలిపివేశారు. ఈ క్రమంలోనే గత ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో యాకూబ్ బంధువులైన బషీరా, సలీమా, లాడెన్ పొరుగు వ్యక్తి నాగయ్య కలిసి దుకాణంలోకి అక్రమంగా ప్రవేశించి, కుమారస్వామిని అసభ్య పదజాలంతో దూషించి, భౌతికంగా దాడి చేసి, సుమారు పది లక్షల రూపాయల విలువైన వెంట్రుకల బండిళ్లను బలవంతంగా తీసుకెళ్లారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పై ఇన్స్‌పెక్టర్ ఎన్ కరుణాకర్ నేతృత్వంలో సెక్షన్లు 296(బి), 329(4), 309(6) ఆర్/డబ్ల్యు 3(5) బిఎన్ఎస్ కింద క్రైమ్ నంబర్ 66/2026గా కేసులు నమోదు చేయగా, ఎస్ఐ జెడ్ రాజేందర్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారని ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ మహా:** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 89 అర్జీలను అందజేసినట్లు అధికారులు తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరంలో మంచినీటి సమస్య సమస్యగానే ఉన్నది. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌ను మేయర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి శుద్ధి ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మేయర్ స్పష్టం చేశారు. నీటి శుద్ధి కోసం అవసరమైన రసాయనాలను సమృద్ధిగా నిల్వ ఉంచుకోవడంతో పాటు, పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. నగరానికి ధర్మసాగర్ నుండి నీటి సరఫరా జరుగుతున్నందున అక్కడి నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి లభ్యతపై స్పష్టమైన అవగాహనతో చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతకుముందు వడ్డేపల్లి ప్రాంతంలోని జంక్షన్ ను మేయర్, కమిషనర్‌లు పరిశీలించారు. రహదారి రద్దీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని జంక్షన్ విస్తరణకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం





చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్ రావు, ఈఈలు రవికుమార్, మాధవి లత, డీఈలు రాజ్‌కుమార్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌ల ఎంపికలో పోటాపోటీ

## ఇరువర్గాల నినాదాలతో తొర్రూరు, జనగామ లో ఉద్రిక్తత

## బీఆర్ఎస్ పార్టీ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో సభ్యులు

## జనగామ, తొర్రూరు, డోర్నకల్ లో ఎంపికలు రేపటికి వాయిదా




**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ కొనసాగుతున్న వేళ పలుచోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కొన్నిచోట్ల ప్రధాన పార్టీలకు స్పష్టమైన మెజారిటీ ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నిక సజావుగా సాగుతున్నప్పటికీ హంగ్ వచ్చిన పలు మున్సిపాలిటీల్లో మాత్రం పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయా మున్సిపాలిటీల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో పలు మున్సిపాలిటీల్లో కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం సజావుగా సాగినపటికీ చైర్మన్లు, వైస్ చైర్మన్ల ఎంపికలో మాత్రం ఘర్షణలు, ఆందోళనలతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బాహాబాహికి దిగాయి. ఇక్కడ ఎక్స్ అఫీషియో ఓటుపై రెండు పార్టీల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణుల వ్యతిరేక నినాదాలతో మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణం హోరెత్తింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్ అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. కౌన్సిలర్ల వాహనం జనగామ మున్సిపల్ కార్యాలయానికి సమీపంలోకి రాగానే తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. అయితే ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో చైర్మన్ ఎన్నిక వాయిదా వేయాలంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇక డోర్నకల్ లోనూ కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేశారు. దీంతో చేసేదేమీ లేక గెలిచిన అభ్యర్థులు, ప్రధాన పార్టీ నేతలు నాయకులు కార్యకర్తలు వెనుతిరిగి పోయారు.



# 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన రచయిత సింగర్ కాసర్ల శ్యామ్

## వరంగల్ జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు గందె నవీన్

**వరంగల్ మహా:** వరంగల్ నగరంలోని పిన్నవారి స్ట్రీట్ సూపర్ స్టార్ కృష్ణ కుమారుడు ఘట్టమనేని మహేష్ బాబు క్యాలెండర్ ను సోమవారం ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రముఖ సినీ పాటల రచయిత సింగర్ కాసర్ల శ్యామ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు గందె నవీన్ మాట్లాడుతూ మా చిన్ననాటి మిత్రుడు కాసర్ల శ్యామ్ ఇప్పటికి దాదాపు 200 పాటలను రచించడం తో పాటు ఆయన కొన్ని పాటలను కూడా పాడి తెలుగు ప్రజల హృదయాలను దోచుకున్న వ్యక్తి అని కొనియాడారు. శ్యాం కింది స్థాయి నుంచి ఉన్నత శిఖరాలను అందుకునటువంటి మా మిత్రుడు రానున్న సినిమా క్రిష్ణా జయ క్రిష్ణా మూవీలో కూడా పాటలు రచించిన మా మిత్రుడితో మహేష్ బాబు క్యాలండర్ ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం రానున్న మహేష్ బాబు సినిమా లో మహేష్ బాబు దరించిన ప్రత్యేకమైన లాకెట్ ను గందె నవీన్ శ్యామ్ మెడలో వేయ్యడం జరిగింది. అంతేకాకుండా వరంగల్ భద్రకాళి గుడి ధర్మకర్త అనంతుల శ్రీనివాస్ ఈ లాకెట్ లను మహేష్ ఫ్యాన్స్ అందరికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు గందె నవీన్, ఉప్పుల అనిల్ కుమార్, వడిచెర్ల ప్రసాద్,చెల్పూర్ రవి కుమార్,బాను సంతోష్, వెనిశెట్టి వెంకన్న, కళ్యాన్, రాము , శివ, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

